# FAPTO
## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య
## FEDERATION OF ANDHRRA PRADESH TEACHER'S ORGANISATIONS

జి.వి.నారాయణరెడ్డి (HMA))
ఛైర్మన్
8008600212

కె.నరహరి (DTF)
సెక్రటరీ జనరల్
9440463584

షేక్ సాబ్జీ (UTF) కో-ఛైర్మన్
ఎం. రఘునాధరెడ్డి (STU) కో-ఛైర్మన్
కె. భానుమూర్తి (APTF-257) కో-ఛైర్మన్
కె.వెంకటేశ్వరరావు (APTF-1938) కో-ఛైర్మన్

సిహెచ్. శరత్‌చంద్ర (BTA) డిప్యూటీ సెక్రటరీ జనరల్
మద్దు రాజేంద్రప్రసాద్ (SC.STUS) డిప్యూటీ సెక్రటరీ జనరల్
జి. శౌరిరాయలు (SA.Asso) కోశాధికారి

కార్యదర్శులు కె.ప్రకాష్‌రావు (APPTA))


లేఖ సంఖ్య : 12/FAPTO/2020. తేదీ : 01/04/2020

శ్రీయుత ప్రిన్సిపల్ సెక్రటరీ వారికి

పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అమరావతి.

అయ్యా !

విషయం : - నాడు -నేడు పనులపై ఇచ్చిన ఆదేశాలు ఉపసంహరించుకోవాలని కోరుటగూర్చి.

సూచిక : - ది 31/03/2020 తమ టెలీ కాన్ఫరెన్స్ ఆదేశాలు.

పై సూచిక లోని తమ ఆదేశాలు ప్రకారం నాడు- నేడు పనులను సోషల్ డిస్టెన్స్ తో నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం దేశం, రాష్ట్రం కరోనా కోరల్లో చిక్కుకుని లాక్ డౌన్ అమలవుతున్న ఈ తరుణంలో రోజు రోజుకూ పాజిటివ్ కేసులు పెరిగిపోతుంటే విద్యాశాఖ ఇలాంటి భిన్నమైన ఉత్తర్వులు ఇవ్వడం తీవ్ర విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఆదేశాలు కరోనా వ్యాప్తికి మరింత దోహదకారి అవుతాయని FAPTO భావిస్తోంది.

ఈ కింది ఇబ్బందులు పరిగణలోకి తీసుకోలేదు.

1. లాక్ డౌన్ నేపధ్యం నిర్మాణాలు చేయడం ఎలా సాధ్యం.
2. నిర్మాణానికి అవసరమైన సిమెంట్, ఐరన్ ఎలా వస్తుంది.
3. ప్రభుత్వం మాత్రమే సరఫరా చేసే ఇసుక ఎలా వస్తుంది.

4. MGNREGS వాళ్ళను ఈ నిర్మాణ పనులకు ఎవరు నియమిస్తారు.
5. తాపీ పనివాళ్ళు, ఇతర పనివాళ్ళు వేరే గ్రామాలనుండి రావాలి. వారిని ఎవరు అనుమతిస్తారు.
6. కరోనా నేపధ్యంలో కూరగాయల దుకాణాలు,కిరాణా దుకాణాలు,మందులషాపులు మాత్రమే నిర్ణీత సమయంలో పని చేస్తున్నాయి. సదరు పనులకు అవసరమైన మెటీరియల్ ఏ షాపు వాళ్ళు అందిస్తారు.

7.ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ లేకుండా పనులు ఎలా జరుగుతాయి. ఉపాధ్యాయులు బయటకు ఎలా వెళ్ళాలి.రవాణా సదుపాయం ఎక్కడిది.

8. ఇంజనీరింగ్ వాళ్ళు చాలా పాఠశాలల్లో మార్కింగ్ కూడా వెయ్యలేదు.

9. రాష్ట్రం అంతటా 144 సెక్షన్ అమలులో ఉన్న స్థితిలో బయటకు వేస్తే పోలీసులు చావకొడుతున్నారు. ఏ పనివాళ్ళూ ఈ పనులకు రావడానికి సిద్ధంగా లేరు. ఏ పాఠశాలలోనూ నిర్మాణానికి కావాల్సిన మెటీరియల్ అందుబాటులో లేదు.

తమ ఆదేశాలు ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదని FAPTO భావిస్తోంది. ప్రధానోపాధ్యాయులు తమ ఆదేశాలతో తీవ్ర ఆందోళనలో ఉన్నారు. లాక్ డౌన్ పూర్తయి సాధారణ పరిస్థితులు నెలకొనేవరకూ పనులు వాయిదా వేయాలి.

కావునా సదరు ఆదేశాలు వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము . లేని పక్షంలో నాడు నేడు పనుల ఆదేశాలను బహిష్కరిస్తామని తెలుపుతున్నాము.

ఇట్లు
తమ విశ్వసనీయమైన

(జి.వి.నారాయణరెడ్డి)
ఛైర్మన్

(కె.నరహరి)
సెక్రటరీ జనరల్

(షేక్ సాబ్జీ)
కో-ఛైర్మన్

(యం. రఘునాథరెడ్డి)
కో-ఛైర్మన్

(కె. బానుమూర్తి)
కో-ఛైర్మన్

(కె.వెంకటేశ్వరరావు)
కో-ఛైర్మన్

(సిహెచ్.శరత్చంద్ర)
డిప్యూటీ సెక్రటరీ జనరల్

(మద్ది రాజేంద్రప్రసాద్)
డిప్యూటీ సెక్రటరీ జనరల్

(జి.శౌరిరాయలు)
కోశాధికారి

(కె.ప్రకాష్‌రావు)
కార్యదర్శి

.